ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం, సెప్టెంబరు 21, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## యూరప్ ఎయిర్‌పోర్ట్‌లపై సైబర్ దాడి

- ప్రధాన విమానాశ్రయాల్లో స్తంభించిన కార్యకలాపాలు
- నిలిచిపోయిన చెక్-ఇన్, బోర్డింగ్ వ్యవస్థలు
- వందల విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం
- పలు విమానసర్వీసులు రద్దు

2లో

# లక్ష డాలర్ల బాంబు..

## ఉత్తర్వుపై సంతకం.. నేటి నుంచే అమల్లోకి..

- అమెరికా పౌరులకు అన్యాయం జరుగుతున్నట్లు ఆక్షేపణ
- ప్రతిభావంతులైన నిపుణులను తాత్కాలికంగా నియమించుకోవచ్చని సూచన
- తమ నిర్ణయం పట్ల టెక్ కంపెనీల సీఈఓలు కచ్చితంగా సంతోషిస్తారని వెల్లడి
- ప్రస్తుతం రూ.4.40 లక్షల దాకా ఉన్న హెచ్%-%1బీ వీసా రుసుము
- ఇకపై విదేశీ ఉద్యోగిని నియమించుకోవాలంటే ఏటా రూ.88 లక్షలు చెల్లించాలి
- అమెరికా కంపెనీలపై పెనుభారం.. స్థానికులకే ప్రాధాన్యం ఇచ్చే అవకాశం
- భారతీయ టెక్నాలజీ నిపుణులకు నష్టమేనంటున్న నిపుణులు



న్యూయార్క్/వాషింగ్టన్: అమెరికా నుంచి వలస దారులను బయటకు పంపించి, అమెరికన్ల మనసులు గెలుచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో పెద్ద బాంబు పేల్చారు. విదేశీ వృత్తి నిపుణులు అమెరికా గడ్డపై ఉద్యోగాలు చేసుకోవడానికి వీలు కల్పిస్తున్న హెచ్-1బీ వీసా వార్షిక రుసుమును ఏకంగా లక్ష డాలర్లకు (రూ. 88 లక్షలకుపైగా) పెంచేశారు. ఈ మేరకు 'నాన్-ఇమిగ్రెంట్ ఉద్యోగుల ప్రవేశంపై ఆంక్షలు' పేరిట సంబంధిత ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. అమెరికా కాలమానం ప్రకారం ఈ నెల 21వ తేదీ నుంచి ఇది అమల్లోకి వస్తుందని తేల్చిచెప్పారు. ప్రతిఏటా హెచ్-1బీ వీసాలు పొందుతున్నవారిలో 70% మంది భారతీయులే కావడంతో వారిపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ డ్రీమ్స్

2లో

# వచ్చేవారమే 'స్థానిక' నోటిఫికేషన్?

- ఎన్నికలకు వెళ్లటానికే ప్రభుత్వం మొగ్గు
- మంత్రులతో సమావేశంలో సీఎం కీలక నిర్ణయం
- నేడు జిల్లా కలెక్టర్లతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై త్వరలో జీవో!
- ఆ వెంటనే ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకే ప్రభుత్వం మొగ్గుచూపింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసి.. వెంటనే వచ్చేవారంలోనే ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ కూడా జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పలువురు మంత్రులతో జరిగిన సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. సెప్టెంబర్ 30వ తేదీలోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. ఎన్నికలు వాయిదా వేయడం కంటే ముందుకు వెళ్లడమే మంచిదన్న అభిప్రాయం వ్యక్తమవడంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు



2లో



## పరాదీనతే ప్రబల శత్రువు

- విశ్వబంధువైన భారత్‌కు విరోధులు లేరు
- ఇతర దేశాలపై ఆధారపడటమే మనకున్న అతిపెద్ద అడ్డంకి
- హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచిన నేపథ్యంలో ప్రధాని మోదీ స్పందన
- ఆత్మనిర్భరతే అసలైన పరిష్కారమని హితబోధ




2లో

## నక్సలైట్లు, టెర్రరిస్టులు ఒకటే..

వారితో చర్చల ప్రసక్తే లేదు

మీడియాతో బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు

# 2026 జూన్‌కు ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్

పల్నాడులో సీఎం చంద్రబాబు



మాచర్ల:"గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసిపోయింది. చెత్తపై పన్ను వేసింది. మేం అధికారంలోకి రాగానే చెత్తపన్ను తొలగించాం. ఆ చెత్తను క్లీన్ చేసే బాధ్యతను తీసుకున్నాను. రాష్ట్రంలో చెత్తనే కాదు, చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తా. రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే ఊరుకునేది లేదు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. మాచర్ల చెరువు వద్ద పేరుకుపోయిన చెత్తను మున్సిపల్ కార్మికులతో కలసి చీపురు పట్టి తొలగించారు. ఈ




## యువత ఆకాంక్షలను పాలకులు పట్టించుకోవాలి

- పాక్‌తో కాదు.. పశ్చిమ దేశాలతో పోటీపడాలి
- మందిరం, మసీదు కాదు.. మౌలిక వసతులే ముఖ్యం
- తెలంగాణలో రీకాల్, రీగ్రెట్, రివోల్ట్ నడుస్తోంది
- ఎన్డీటీవీ యువ -2025లో బీఆర్ఎస్ నేత కేటీఆర్

2లో

## ఉప్పు నీరు చేరి పాడైన కొబ్బరి తోటలను స్వయంగా పరిశీలిస్తా: పవన్ కల్యాణ్

- కోనసీమలోని శంకరగుప్తం ప్రాంతంలోని కొబ్బరి తోటల్లోకి తరచు ప్రవేశిస్తున్న సముద్రపు నీరు
- సముద్రపు ఉప్పు నీరు కారణంగా దెబ్బతింటున్న కొబ్బరి తోటలు
- దసరా తర్వాత స్వయంగా ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



# వచ్చేవారమే 'స్థానిక' నోటిఫికేషన్?

ఆదివారం ఉదయం 11 గంటలకు అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని నిర్ణయించారు. విశ్వసనీయ సమాచారం మేరకు వచ్చే గురువారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు తెలిసింది. మెజారిటీ అభిప్రాయం మేరకే..: గ్రామ పంచాయతీలకు దాదాపు 20 నెలలు, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు దాదాపు 14 నెలల కిందట కాలపరిమితి ముగిసింది. ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని భావించి ఇంతకాలం ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేస్తూ వచ్చింది. ఓబీసీలకు రిజర్వేషన్ల కల్పనకు అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి గవర్నర్‌కు పంపగా, దానిని ఆయన రాష్ట్రపతి అనుమతి కోసం పంపించారు. ఇప్పుడు ఆ బిల్లు రాష్ట్రపతి వద్దనే పెండింగ్‌లో ఉంది. దీంతో మరో ప్రయత్నంగా పంచాయతీరాజ్ చట్టంలో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా పరిమితి విధించిన నిబంధనను తొలగిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదించి గవర్నర్‌కు పంపించింది. ఆ బిల్లు కూడా ప్రస్తుతం గవర్నర్ దగ్గర పెండింగ్‌లోనే ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాష్ట్రపతి, గవర్నర్లు బిల్లులను ఆపే అధికారంపై సుప్రీంకోర్టులో ఉన్న కేసు తేలిన తరవాతే ఎన్నికలకు వెళ్తామని చెప్పారు. కానీ, శనివారం సాయంత్రం ఆయన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ తదితర అందుబాటులో ఉన్న మంత్రులతోపాటు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తోనూ సమాలోచనలు జరిపారు. అనంతరం ఎన్నికలకు వెళ్లడానికే మొగ్గు చూపినట్లు తెలిసింది. హైకోర్టు విధించిన గడువులోగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం. రిజర్వేషన్ల జీవో జారీ చేసిన తరువాత న్యాయస్థానాలకు వెళ్లే సమయం ఇవ్వకుండా నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉందని తెలిసింది.


# నక్సలైట్లు, టెర్రరిస్టులు ఒకటే..

హైదరాబాద్: ఉగ్రవాదులు, మావోయిస్టులు ఒకటేనని, అందువల్ల టెర్రరిస్టులు లేదా మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు స్పష్టంచేశారు. మావోయిస్టులు ఆయుధాలు విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలని చెప్పినా వినకపోవడంతోనే కేంద్రం 'ఆపరేషన్ కగార్'ను చేపట్టిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలైట్లతో జరిపిన చర్చలు ఎందుకు విఫలం అయ్యాయో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలైట్లను చర్చలకు పిలిచి ఎన్‌కౌంటర్ చేసిందని, ఇప్పుడు కేంద్రం 'కగార్'నిర్వహిస్తుంటే అభ్యంతరం ఎందుకు చెబుతున్నారని నిలదీశారు. శనివారం బీజేపీ కార్యాలయంలో రాంచందర్‌రావు మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. అవినీతి, లోటు బడ్జెట్, అప్పుల్లోనే తెలంగాణ రైజింగ్ అని, వీటన్నింటి ప్రభావంతో త్వరలోనే ఇక్కడి కాంగ్రెస్ సర్కార్ డౌన్ ఫాల్ తథ్యమని జోస్యం చెప్పారు. రాహుల్‌గాంధీ పేలుస్తానన్న హైడ్రోజన్ బాంబు తుస్సుమందని రాంచందర్‌రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ ఓట్‌చోరీ ఆరోపణలతో ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారని చెప్పారు. గతేడాది ఏపీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హైదరాబాద్‌లోని సగానికిపైగా మంది రెండు రాష్ట్రాల్లో ఓట్లేశారని చెప్పారు. అందువల్ల డూప్లికేట్ ఓట్ల తొలగింపు వంటి వాటిని సరళీకరించాల్సి ఉందని పేర్కొన్నారు.

# పరాదీనతే ప్రబల శత్రువు

భావ్‌నగర్(గుజరాత్): హెచ్-1బీ వీసాల దరఖాస్తు ఫీజును ఏకంగా లక్ష డాలర్లకు పెంచేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతీయుల నెత్తిన భారీ పిడుగు పడేసిన నేపథ్యంలో భారత ప్రధాని మోదీ హితబోధ ధోరణిలో స్పందించారు. శనివారం గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసి తర్వాత 'సముద్రం నుంచి సమృద్ధిదాకా'కార్యక్రమంలో మాట్లాడారు. "విశ్వబంధు భావనతో భారత్ దూసుకుపోతోంది. అందరితో మిత్రత్వం, సత్సంబంధాలు కోరుకునే, కొనసాగించే భారత్‌కు ప్రపంచంలో ప్రత్యేకంగా శత్రువంటూ ఎవరూ లేరనే చెప్పాలి. కానీ ఇతర దేశాలపై ఆధారపడటం అనే వైఖరి మనకు పెద్ద శత్రువులా తయారైంది. ఇలా మనపై పైచేయి సాధిస్తున్న పర్యాదీనతను మనందరం కలసికట్టుగా ఓడిద్దాం. విదేశాలపై అతిగా ఆధారపడితే అంతగా స్వదేశం విఫలమవుతుంది. విశ్వశాంతి, శ్రేయస్సు, సుస్థిరత కోసం పాటుపడే దేశం కచ్చితంగా స్వయంసమృద్ధిని సాధించాలి. స్వావలంబన సాధించకుండా ఇతర దేశాలపై ఆధారపడితే జాతీయ ఆత్మగౌరవం అనేది దెబ్బతింటుంది"అని మోదీ అన్నారు. "140 కోట్ల ప్రజల భవిష్యత్తును విదేశీ శక్తుల చేతుల్లో పెట్టబోం. విదేశీ పర్యాదీనత అనేది మన జాతీయాభివృద్ధిని నిర్దేశిస్తుందంటే అస్సలు అంగీకరించబోం. మన భావితరాల భవిష్యత్తును ఇతరుల చేతికి అందించబోం. ఏకంగా 140 కోట్ల జనాభా ఉన్న దేశం ఇతర దేశాలపై ఆధారపడితే జాతి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టినట్లే లెక్క. ఒక సామెత లాగా చెప్పాలంటే 100 సమస్యలకు ఒకే పరిష్కారం ఉన్నట్లు.. భారత్ ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారం ఉంది. అదే ఆత్మనిర్భరత"అని మోదీ ఉద్ఘాటించారు. పనిలోపనిగా ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీలపై, గత ప్రభుత్వాలపై విమర్శలు గుప్పించారు. "భారత్‌లో నిగూఢంగా దాగి ఉన్న సామర్థ్యాలను వెలికితీసే ప్రయత్నాలు స్వాతంత్ర్యం వచ్చాక ఆరేడు దశాబ్దాలదాకా జరగనేలేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పెంచిపోషించిన లైసెన్స్‌రాజ్ వ్యవస్థలో దేశాభివృద్ధి పడకేసింది. లైసెన్స్-కోటా రాజ్యంలో భారత్ విశ్వవిపణిలోకి అడుగుపెట్టలేక ఒంటరిగా మిగిలిపోయింది. ఆ తర్వాత ప్రపంచీకరణ శకం మొదలైనప్పుడు గత ప్రభుత్వాలు తప్పిదాలే చేశాయి. దేశావసరాలు తీర్చుకునేందుకు స్వావలంబన సాధించాల్సిందిపోయి కేవలం దిగుమతులపైనే దృష్టిపెట్టాయి. దీంతో వేల కోట్ల రూపాయల కుంభకోణాలు సర్వసాధారణమయ్యాయి. తప్పుడు విధానపర నిర్ణయాల కారణంగా ప్రభ కోల్పోయిన రంగాల్లో నౌకల తయారీ పరిశ్రమ కీలకమైంది. గతంలో భారతీయ తయారీ నౌకలనే మనం ఉపయోగించేవాళ్లం. ఇప్పుడు విదేశాలపై ఆధారపడుతున్నాం. అప్పట్లో ఎగుమతిదిగుమతి సరుకుల్లో 40 శాతం భారతీయ నౌకల్లో జరిగేవి. ఇప్పుడు కేవలం 5 శాతం నౌకల్లో జరుగుతోంది. మిగతావన్నీ విదేశీ నౌకలే. అందుకే ఏటా ఏకంగా రూ.6 లక్షల కోట్లను వినియోగ ఖర్చుల కింద విదేశీ నౌకల కంపెనీలకు చెల్లించాల్సి వస్తోంది. ఈ లెక్కన ఏడు దశాబ్దాల్లో ఎంత చెల్లించామో లెక్కేసుకోండి. ఇంత సొమ్ము విదేశాలకు వెళ్లడంతో ఆయా దేశాల్లో ఉపాధి పెరిగింది.

## ఉచిత బస్సుపై బీఆర్ఎస్ దుష్ప్రచారం: సీతక్క, మంత్రి



హైదరాబాద్ : పేదల సంక్షేమానికి, మహిళా సంక్షేమానికి పార్టీ కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేసింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే పొదుపు సంఘాలు ఏర్పాటయ్యాయని మంత్రి సీతక్క అన్నారు. రుణాలు తీసుకుని లక్షల మంది లబ్ది పొందుతున్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బ్యాంకులు, సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇప్పించి, వడ్డీ ప్రభుత్వం కడుతోంది. 95 శాతం మహిళలు సక్రమంగా తీసుకున్న ఋణాలు చెల్లిస్తున్నారు. ఉచిత బస్సు పై బీఆర్ఎస్ వాళ్ళు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆడవాళ్ళు ఒక్క దగ్గర ఉండరు, కొట్టుకుంటారు అని మహిళలను ఇన్సల్ట్ చేస్తున్నారు.. ఆర్టీసీ బస్సు లకు మహిళలను ఓనర్లుగా మార్చాము. పెట్రోల్ బంకులు నిర్వహిస్తూ మహిళలు తమ సత్తా చాటుతున్నారు. నగరంలో 35 చోట్ల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు నడిపిస్తున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలపై బీఆర్ఎస్ నాయకులు చేసే దుష్ప్రచారం నమ్మొద్దని అన్నారు. వైఎస్ ప్రభుత్వంలో మహిళలు కూడబెట్టిన డబ్బులను, కేసీఆర్ ప్రభుత్వం తినేసింది. ప్రస్తుతం కొన్ని మహిళా సంఘాలు డిఫాల్టర్లు గా మారడానికి గత ప్రభుత్వమే కారణం . గతంలో వాళ్ళు ఇచ్చిన బతుకమ్మ చీరలు వల్ల బిడ్డలు, భార్యలు, బంధువులు కట్టుకోలేదు. బతుకమ్మ పండగకు కూడా కాంగ్రెస్ పైన విష ప్రచారం చేసి పాట విడుదల చేశారు. పండగ ను ఉపయోగించుకుని రాజకీయ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.

# రాసాల జయంత్ సాగర్ పంచ దిన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

**జయంత్ సాగర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి కాంటెస్ట్ సర్పంచి ఉప్పల లింగస్వామి**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు, భగీరథ ఆత్మగౌరవ భవన్ టెస్టు మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్ కుమారుడి జయంత్ సాగర్ పంచదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని జయంత్ సాగర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, పలు పార్టీల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్న నారాయణపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కాంటెస్ట్ సర్పంచి ఉప్పల లింగస్వామి, మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గోల్లూరి గణేష్ సాగర్, ప్రముఖ రియల్టర్ ఢిల్లీ వెంకట్, నల్లగొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్, రంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సంగిశెట్టి ధనంజయ్, బిజెపి నాయకులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, తెలంగాణ సగర సంఘం నాయకులు గోల్లూరి రాములు సాగర్, తెలంగాణ బిక్షం, కొండ గిరి గౌడు, రాచకొండ రవీంద్ర చారి, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర నాయకులు కల్లెట్ల మారయ్య, కల్లెట్ల వెంకన్న, నల్లగొండ జిల్లా యాదాద్రి జిల్లా సగర సంఘం నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రాసాల జయంత్ సాగర్ పంచ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని, కొడుకుని కోల్పోయిన బాధని తట్టుకోలేమని రాసాల వెంకటేష్ సాగర్ ని ఓదార్చారు మనోధైర్యంతో మీ కుటుంబ సభ్యులు మెలగాలని పలు సూచనలు చేశారు



# యూరప్ ఎయిర్‌పోర్ట్‌లపై సైబర్ దాడి

న్యూఢిల్లీ: ఆసియా దేశాల్లో రహదారు లను ఎంత విపరీతంగా వినియోగిస్తారో యూరప్ దేశాల్లో విమానాలను పౌరులు అంతే స్థాయి లో ఉపయోగిస్తారు. నిత్యం అత్యంత రద్దీగా ఉండే యూరప్‌లోని పలు దేశాల్లోని ప్రధాన విమానాశ్రయాలపై శనివారం అనూహ్యంగా హఠాత్తుగా ఒకేసారి సైబర్ దాడి జరిగింది. ఈ దెబ్బకు ఆయా విమానాశ్రయాల్లో లక్షలాది మంది ప్రయాణికుల చెక్%-%ఇన్, బోర్డింగ్ సర్వీసులు స్తంభించిపోయాయి. సేవలు నిలిచిపోవడంతో లక్షలాది మంది ప్రయాణికులు అవస్థలు పడ్డారు. సర్వీస్ ప్రొవైడర్లను సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా చేసుకోవడంతో ఈ సమస్య తలెత్తినట్లు తెలుస్తోంది. అయితే వెంటనే అప్రమత్తమైన నిపుణులు పరిస్థితిని సాధారణ స్థాయికి తీసుకొచ్చేందుకు రంగంలోకి దిగారు. ప్రస్తుతానికి పరిస్థితి దాదాపు అదుపులోకి వచ్చిందని, స్వల్పస్థాయిలో ప్రయాణికులే ఇంకా ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. అయితే ఎయిర్‌పోర్ట్‌లో విమానసర్వీసుల వ్యవస్థలో పటిష్ట భద్రతా లోపించిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లండన్‌లోని ప్రఖ్యాత హీత్రూ ఎయిర్‌పోర్ట్ మొదలు బెల్జియంలోని బ్రస్సెల్‌లో ఎయిర్‌పోర్ట్, జర్మనీలోని బెర్లిన్ విమానాశ్రయం దాకా పలు ఎయిర్‌పోర్ట్‌లు సైబర్‌దాడుల ప్రభావాన్ని చవిచూశాయి. ఎయిర్‌లైన్స్, ఎయిర్‌పోర్ట్ వ్యవస్థల్లో సైబర్‌దాడి జరగలేదని కేవలం సర్వీస్ ప్రొవైడర్లలోనే ఈ ఘటన జరిగిందని బ్రస్సెల్స్ ఎయిర్‌పోర్ట్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. "కొన్ని ఎయిర్‌పోర్ట్‌లలో మల్టీ%-%యూజర్ సిస్టమ్ ఎన్విరాన్‌మెంట్ (మ్యూస్) సాఫ్ట్‌వేర్‌పై సైబర్‌దాడి జరిగింది. దీంతో ప్రయాణికులు సొంతంగా చెక్%-%ఇన్ చేసుకోవడం, బోర్డింగ్ పాస్ ముద్రణ, బ్యాగులకు ట్యాగ్‌లు తదితర సేవలు అందుబాటులోకి లేకుండా పోయాయి"అని ఈ సాఫ్ట్‌వేర్ సేవలు అందించే కోలిన్స్ ఏరోస్పేస్ సంస్థ తెలిపింది. "యథాలాపంగా జరిగిన దాడి కాదు. హ్యాకర్లు, నేరముఠాలు లేదా యూరప్ అంటే గిట్టని దేశాలు తమ సైబర్ నిపుణులతో చేయించిన దాడి ఇది. ఒకేసారి వేర్వేరు దేశాల్లోని వేర్వేరు సర్వీస్ ప్రొవైడర్ల సమక్షంలో పనిచేసే ఎయిర్‌పోర్ట్‌లపై జరిగిన దాడి ఇది. ఇది నిజంగా ఆశ్చర్యానికి, షాక్‌కు గురిచేసే దాడి. ప్రపంచంలోనే మంచి పేరున్న ఏవియేషన్, రక్షణరంగ కంపెనీల సాఫ్ట్‌వేర్‌పైనే దాడి జరిగింది. భద్రతావైఫల్యాలను ఈ ఘటన ఎత్తిచూపిస్తోంది" అని ప్రయాణి నిపుణుడు పాల్ ఛార్లెస్ విశ్లేషించారు.

# యువత ఆకాంక్షలను పాలకులు పట్టించుకోవాలి

హైదరాబాద్: యువత ఆకాంక్షలను విస్మరిస్తే ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని అంటుతుండగా పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ మందిర్%-% మస్జిద్ పేరిట ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధాని నరేంద్ర మోదీ విజయం సాధించారని మండిపడ్డారు. ముంబైలో శనివారం సాయంత్రం జరిగిన 'ఎన్డీటీవీ యువ 2025'సదస్సులో కేటీఆర్ ప్రసంగించారు. 'దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను ప్రధాని మోదీ గాలికొదిలేశారు. చైనా, జపాన్‌తోపాటు అమెరికా వంటి పశ్చిమ దేశాలను అధిగమించే ప్రయత్నం చేయకుండా మనకంటే వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదు'అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. 'ప్రస్తుత తరం యువత (జెన్%-%జీ) కేవలం డిజిటల్ మీడియాకే పరిమితం కాకుండా సమాజం పట్ల అపారమైన బాధ్యతతో పనిచేయాలి. జెన్ జీ శక్తిని పాలకులు తక్కువగా అంచనా వేయొద్దు. తెలంగాణలో 400 ఎకరాల అటవీ భూమిని అమ్మే ప్రభుత్వ ప్రయత్నాలు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పోరాటంతో నిలిచిపోయింది. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత రాజకీయాల్లోకి వచ్చి భవిష్యత్తు నిర్ణేతలు కావాలి. దేశంలోని యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్ కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించింది'అని కేటీఆర్ గుర్తు చేశారు. 'గడిచిన పదేళ్లలో అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరంతోపాటు అమెజాన్‌రీ అతిపెద్ద క్యాంపస్, అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీ హబ్ వంటివి తెలంగాణలో సాధ్యమయ్యాయి. ఇదే రీతిలో మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయింది. మనదేశంలోని 38 కోట్ల జెన్%-%జీ యువత సరికొత్త ఆలోచనలతో ప్రపంచ గతిని మార్చేందుకు ప్రభుత్వాలతో కలిసి పనిచేయాలి. ప్రస్తుతం తెలంగాణలో రీకాల్, రిగ్రెట్, రివోల్ట్ నడుస్తోంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుతో ప్రజలు పోల్చి (రీకాల్) చూసుకుంటున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించుకోనందుకు (రిగ్రెట్) బాధపడుతున్నారు. త్వరలోనే అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరగబడే (రివోల్ట్)కు అవకాశం ఉంది'అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రహదారి భద్రతా సెస్ పేరుతో ఒక్కో కొత్త వాహనం కొనుగోలుపై ఏకంగా రూ.2వేల నుంచి రూ.10 వేల వరకు అదనపు భారం వేయాలని చూడటం పేద, మధ్యతరగతి ప్రజానీకాన్ని దగా చేయడమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు.

# లక్ష డాలర్ల బాంబు..

(మొదటి పేజీ తరువాయి)

వదులుకోవాల్సి రావొచ్చని అంటున్నారు. అమెరికా కేంద్రంగా పనిచేస్తూ విదేశీయులను నియమించుకొనే కంపెనీలు వారికి హెచ్%-%1బీ వీసాలు జారీ చేయడానికి ప్రతి సంవత్సరం రూ.88 లక్షలకుపైగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ భారాన్ని మోయలేని కంపెనీలు విదేశీ ఉద్యోగులను పక్కనపెట్టి, స్థానిక అమెరికన్లకే ప్రాధాన్యం ఇవ్వొచ్చు. సరిగ్గా ట్రంప్ ఆశిస్తున్నది కూడా ఇదే. ట్రంప్ ప్రభుత్వ నిర్ణయం వెంటనే ప్రభావం చూపింది. గడువు దాటితే రూ.88 లక్షలు చెల్లించక తప్పని పరిస్థితి ఉండడంతో ప్రస్తుతం విదేశాల్లో ఉన్న హెచ్%-%1బీ వీసాదారులు, వారి కుటుంబ సభ్యులు తక్షణమే అమెరికాకు చేరుకోవాలని కంపెనీలు ఆదేశించాయి. దాంతో విమానాశ్రయాల్లో ఒక్కసారిగా రద్దీ పెరిగింది. టిక్కెట్ల ధరలకు రెక్కలొచ్చాయి. ఉత్తర్వు అమల్లోకి వచ్చే నిర్దేశిత గడువులోగా అమెరికాలో అడుగుపెట్టడానికి హెచ్%-%1బీ వీసాలు కలిగిన విదేశీ ఉద్యోగులు పరుగులు తీశారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ ఉద్యోగులను మాత్రమే అమెరికాలోకి అనుమతించాలన్నదే తమ విధానమని డొనాల్డ్ ట్రంప్ స్పష్టంచేశారు. హెచ్%-%1బీ వీసా కార్యక్రమం అమెరికా జాతీయ భద్రతకు ముప్పుగా మారిందని ఆయన ఆక్షేపించారు. నైపుణ్యంతో కూడిన పనులు చేయడానికి విదేశాల నుంచి తాత్కాలిక ఉద్యోగులను తీసుకురావడానికి ఉద్దేశించిన ఈ వీసా దుర్వినియోగం అవుతోందని అన్నారు. అమెరికా ఉద్యోగుల స్థానంలో తక్కువ వేతనం, తక్కువ నైపుణ్యాలు కలిగిన విదేశీయులను నియమించుకోవడానికి హెచ్%-%1బీని ఒక అస్త్రంగా వాడుకుంటున్నారని విమర్శించారు. అంతేకాకుండా ఈ వీసాలపై ఆధారపడిన ఔట్‌సోర్సింగ్ కంపెనీలు వీసా




మోసాలు, మనీ లాండరింగ్, ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నట్లు తమ దర్యాప్తు సంస్థలు గుర్తించాయని చెప్పారు. విదేశీయులను అడ్డదారుల్లో అమెరికాకు చేరవేస్తున్నట్లు కనిపెట్టాయని పేర్కొన్నారు. ఈ అక్రమాలను అరికట్టడానికి కంపెనీలపై వీసా దరఖాస్తు ఫీజులు పెంచక తప్పడం లేదని వివరించారు. విదేశీ నిపుణుల్లో అత్యంత ప్రతిభావంతమైన నిపుణులను తాత్కాలికంగా నియమించుకోవడానికి కంపెనీలకు అనుమతి ఇస్తున్నామని, అందుకు ఎలాంటి అడ్డంకులు లేవని ప్రకటించారు. తమ నిర్ణయం పట్ల టెక్ కంపెనీల సీఈఓలు కచ్చితంగా సంతోషిస్తారని ట్రంప్ వ్యాఖ్యానించారు. వీసాల ముసుగులో కొనసాగుతున్న విచ్చలవిడి వలసలకు కళ్లెం వేయక తప్పదని పరోక్షంగా తేల్చిచెప్పారు. కంప్యూటర్ సంబంధిత రంగాల్లో కంపెనీలు హెచ్%-%1బీ వీసాలతో విదేశీయులకు ఉద్యోగాలు ఇస్తూ అమెరికన్లకు అన్యాయం చేస్తున్నాయని తప్పుపట్టారు. 2003లో హెచ్%-%1బీలు పొందిన విదేశీయుల్లో ఐటీ ఉద్యోగులు 32 శాతం మంది ఉండగా, ఇప్పుడు వారి సంఖ్య 65 శాతానికి చేరడం గమనార్హం. ట్రంప్ తాజా నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు స్వాగతిస్తుండగా, మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. నిపుణులైన విదేశీ మానవ వనరులను అమెరికాకు దూరంచేసే ప్రయత్నం మానుకోవాలని ట్రంప్ ప్రత్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ముందు పెన్షన్ పెంచాలని వికలాంగులు ధర్నా

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20 :పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బాలాపూర్ మండల్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ ముందు పెన్షన్ పెంచాలని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మహా ధర్నాను విజయవంతం చేయడం జరిగింది ఎం ఆర్ పి ఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి మండల ఇన్చార్జి బోర్ర రవి మాదిగ ఆధ్వర్యంలో బాలాపూర్ మండల్ కన్వీనర్ వంక ప్రభాకర్ మాదిగ ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు డీకే నరసింహ మాదిగ జనార్ధన్ మాదిగ పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధమే - అధికార పార్టీపెంచదు ప్రతిపక్షం అడగదు అదే విధంగ ప్రతిపక్ష నాయకురాలు నియోజవర్గ స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పెంచమని అసెంబ్లీలో ఏనాడుఅడగదు స్థానిక వితంతువులు ఆసరా పెన్షన్ దారులు వృద్ధులు వికలాంగుల బీడీ కార్మికులు గీతా కార్మికుల మనోభావాలు దెబ్బ తినే విధంగా వ్యవహరిస్తా ఉన్నారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత గీత కార్మికులకు 4000 పెన్షన్ పెంచుతామని చెప్పి నేటికీ 22 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకపోవడం ఏంటని ప్రశ్నించారు. అదేవిధంగా ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలకు కొద్ది పెండింగ్లో ఉన్న పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాలాపూర్ మండల్ బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది పెన్షన్లు పెంచకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పై యుద్ధం చేయడానికి పెన్షన్దారులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల లోపు పెన్షన్లు పెంచకపోతే పెన్షన్ దారుల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు.




ఈ కార్యక్రమంలో వికలాంగుల బాలాపూర్ దివ్యాంగుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల కామాచి మహేష్ ఉపాధ్యక్షులు అల్లం రామకృష్ణ లీగల్ అడ్వైజర్ ప్రేమ్ కుమార్ విజయకుమార్ లింగస్వామి చాగంటి పుల్లయ్య కొండమీద శ్రీనివాస్ రవి చంద్రశేఖర్ నవీన్ నరసింహ అంజి కుమార్ కల్పనా శీను దుర్గ జంగమ్మ మూర్తి ప్రవీణ్ సురేష్ కల్పన చంద్రకళ విజయ్ కుమార్ సురేందర్ శేఖర్ సంతోష్ శేఖర్ భాస్కరాచారి విజయ్ కుమార్ ప్రభాకర్ శేఖర్ సత్యనారాయణ గజేందర్ బాలమణి సురేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్డిఎఫ్ ఫండ్స్‌ను వెంటనే మంజూరు చేయాలి

## 35వ డివిజన్ పర్యటనలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20 :మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35వ డివిజన్లో లిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా డ్రైనేజ్ అవుట్‌లెట్ సమస్య తన దృష్టికి రావడంతో, ఆ ప్రాంతంలో ప్రత్యక్షంగా పరిశీలించారు. డ్రైనేజ్ నీరు మరియు అధిక వర్షపాతం సమయంలో బడంగ్‌పేట్, బాలాపూర్ పై ప్రాంతాల నుండి విపరీతంగా వర్షపు నీరు చేరి డ్రైనేజ్ వ్యవస్థ పొంగిపొర్లుతోందని అతి ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు అవస్థలు ఎదుర్కొంటున్నారని స్థానికులు వివరించారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, ఎస్ఎన్‌డిపి నాలా అధికారులతో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చర్చించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కొరకై మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో మంజూరైన ఎస్డిఎఫ్ ఫండ్స్ తక్షణమే మంజూరు చేయాలని రేవంత్ సర్కార్ కు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కమిషనర్, డీఈ సహా ఇతర అధికారులు, స్థానిక మాజీ కార్పొరేటర్ సౌందర్య విజయ్, అర్కల కామేష్ రెడ్డి, శీను నాయక్, అర్కల భూపాల్ రెడ్డి, మదారి రమేష్ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, పల్లె జంగయ్య గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛభారత్ ఉంటేనే సమర్థ భారత్ సాధ్యం

## - జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

కల్వకుర్తి సెప్టెంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:-భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి సేవా పక్షంలో భాగంగా శనివారం కల్వకుర్తి పట్టణంలో అధ్యక్షుడు గన్నోజు బాబిదేవ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి మాట్లాడుతూ సుమారు 9 సంవత్సరాల క్రితం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున భారతదేశంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. గ్రామాలు కూడా శుభ్రంగా ఉండాలని దేశంలోని ప్రతి గ్రామానికి ట్రాక్టర్లు ఇవ్వడం జరిగింది. అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీకి స్వచ్ఛభారత్ కింద సిసి రోడ్లకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలకు సుమారు 10 కోట్ల రూపాయలు నిధులు రావడం, అలాగే కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా డ్రైనేజీ లో, రోడ్ల పై చెత్తను వేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. దేశం సమర్థంగా ఉండాలంటే ముందు దేశంలోని ప్రజలు ఆరోగ్యకరంగా ఉండాలి ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రాంతాలు అన్ని పరిశుభ్రంగా ఉండాలి అప్పుడే ఆరోగ్యవంతమైన దేశంలోని ప్రజలు భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెడతారు. అప్పుడు భారతదేశం సమర్థ దేశంగా సమర్థభారతగా ప్రపంచం ముందు నిలుస్తుంది, అదేవిధంగా మున్సిపాలిటీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను వారి కష్టాన్ని ప్రజలు గుర్తించాలని వారణాసిలో నరేంద్ర మోడీ పారిశుద్ధ కార్మికుల కాళ్లు కడిగిన విషయాన్ని మనం మర్చిపోవద్దని పారిశుద్ధ్య కార్మికులను గౌరవించాలని అన్నారు, ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు, బోడ నరసింహ,జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్



రెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ శ్యామ్,సీనియర్ నాయకులు సూర్య కృష్ణ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి,పాలకూరల రవి గౌడ్,సురేందర్ గౌడ్,లింగారెడ్డి, బీజేవైఎం చంద ముదిరాజ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండోజు గంగాధర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బృంగి వివేకానంద,గిడ్డి నర్సిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నాప శివ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లూరు శ్రీధర్,పట్టణ కార్యదర్శి తగుళ్ల వెంకటేష్ యాదవ్, పట్టణ కోశాధికారి లక్ష్మీనరసింహ,మర్రిపల్లి సురేష్ యాదవ్,అరవింద్ రెడ్డి, పురం మహేష్ రెడ్డి,వాకిటి శ్రీకాంత్, పానుగంటి మల్లేష్ గౌడ్, మరియు కార్యకర్తలు నాయకులు మున్సిపాలిటీ సిబ్బంది పరిశుద్ధ కార్యక్రమాలకు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో రక్తదాన శిబిరం

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20 :ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శనివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో సంగం బ్లడ్ బ్యాంక్ సమక్షంలో మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మరియు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ సేవా భావనతో రక్తదానం చేయడం ఒక గొప్ప పని అని, మోదీ జన్మదినాన్ని ఇలా సామాజిక సేవలతో జరుపుకోవడం ప్రతి ఒక్క కార్యకర్తకు గర్వకారణమని తెలిపారు. రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలు నిలబెట్టవచ్చు అని, నేటి యువత ఈ తరహా సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రామ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, గడ్డం లక్ష్మా రెడ్డి, రామోజీ అమితా శ్రీశైలం చారి, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు విజయేందర్ కుమార్, కార్యదర్శులు వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, మంజులా రాణి, బిజెపి




నాయకులు ఎడ్ల మల్లేష్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్, చేకూరి రాంబాబు గౌడ్, నరసింహా రెడ్డి, నరేష్, ప్రభాకర్, జంగా చారి, బీజేవైఎం నాయకులు నితిన్ రెడ్డి, నరేష్ యాదవ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు పెద్ద పండుగ బతుకమ్మ...రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :9 రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సాంప్రదాయం మనదని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.పాఠశాలలకు ఆదివారం నుండి సెలవు రోజులు అవ్వడం వలన శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ వేడుకలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థినులు తెచ్చిన తంగేడు, గునుగు, తామర, చామంతి, బంతి పూలతో తెలంగాణ సంస్కృతిని ఉట్టిపడేలా పేర్చిన బతుకమ్మను చూసి కార్పొరేటర్ అభినందించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ డీజే స్టెప్పులకు చప్పట్లు కొడుతూ విద్యార్థినిలతో ఆడి పాడి వారిలో జోష్ నింపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి మనిషి జీవితానికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం పెనవేసుకొని ఉంటుందని ప్రకృతి మనిషికి జీవంతో పాటు అహ్లాదాన్ని, ఆనందాన్నిస్తుందని అలాంటి ప్రాస్తశ్యం బతుకమ్మ పండుగకు ఉందని తెలిపారు. 9 రోజులు 9 రూపాల్లో బతుకమ్మను తయారుచేసి పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో 'బతుకమ్మ' పండుగను తెలంగాణ వ్యాప్తంగా పిల్లాపెద్ద ప్రతిఒక్కరూ ఘనంగా



జరుపుకుంటారని 9 రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సంప్రదాయం మనదని వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, పి.ఆర్.టీ.యు టి.ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, పిఈటీ కేశవ రెడ్డి, ఉపాధ్యాయులు వీరేశం, ఆంజనేయులు, కర్ణ, లక్ష్మి, ఉదయకుమారి, దుర్గా భవాని మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.




## ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ ఉస్మానియా యూనివర్సిటీ బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మాజీ మేయర్,

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20 : ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ లో ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ ఉస్మానియా యూనివర్సిటీ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధించేందుకు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను చాటేందుకు బతుకమ్మ పండుగ ప్రపంచంలోనే ప్రసిద్ధి అని అన్నారు. ఇది మహిళల ఐక్యతకు, ప్రకృతితో వారికున్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఆడపడుచులకు అన్నదమ్ములు అండగా నిలిచి గొప్పగా జరుపుకునే పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మెంబర్ రంగు బాలలక్ష్మి, గద్వాల్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ రేగులపాటి రమ్య రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం ఇందుజా రెడ్డి, విద్యార్థి నాయకులు మేదా శ్రీను, చింతకింది రంజిత్, వినయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తవారికి పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

ప్రత్యేక ప్రతినిధి సెప్టెంబర్ 20( వార్త మిర్రర్)వికలాంగులకు, 6000/- వృద్ధులకు,వితంతువులకు,ఒంటరి మహిళలకు, గీత కార్మికులకు, నేత కార్మికులకు రూ,,4000/- పెన్షన్ పెంచాలి అన్ని డిమాండ్ చేస్తూ.కొత్త వారికి పెన్షన్లు వెంటనే మంజూరీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలంలోని ఆత్మకూర్ (ఎం), మొరిపిరాల, సింగారం, పల్లెర్ల, ఖప్రాయపల్లి, టి రేపాక గ్రామాలతో పాటు మండలం లో ని గ్రామ పంచాయతీ కార్యాలాయల ముందు పెన్షన్ దారులతో ముట్టడి నిరసన చేయడం జరిగింది.అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ లలో లో పెన్షన్ దారుల డిమాండ్స్ తో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,మండల కన్వీనర్ మందుల లింగ స్వామి మాదిగ, వి హెచ్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్, వి హెచ్ పి ఎస్ నాయకులు మండల నాయకులు యాస వెంకట్ రెడ్డి,ముప్పిడి స్వామి,జామ సుధాకర్, రాగీరు లింగయ్య గౌడ్, కొల్లా స్వామి రెడ్డి,పుట్టల యాదగిరి, బత్తుల స్వామి యాదవ్, సామ నర్సింహ్మా రెడ్డి, వంగరి బుచ్చి రాములు పద్మశాలి, మందుల లక్ష్మయ్య, గట్టు యాదగిరి, పబ్బతి అండమ్మ, ముత్యం పరదేశీ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, మొగిలిపాక చంద్రయ్య తదితరు పెన్షన్ దారులు పాల్గొన్నారు.



## ప్రజల సంరక్షణ కొరకు వీధి కుక్కలను పట్టిస్తున్న మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

ప్రత్యేక ప్రతినిధి సెప్టెంబర్ 20( వార్త మిర్రర్ )

భువనగిరి పట్టణ 23వ వార్డులో గత కొన్ని రోజుల నుండి విపరీతమైన వీధి కుక్కలు స్వైర విహారం చేయడం వల్ల వార్డులోని పాఠశాల విద్యార్థులను మరియు వయోవృద్ధులను చిన్నారులను మహిళలను వీధి కుక్కలు కరవడం వల్ల చాలామందికి తీవ్రమైన గాయాలయి అనారోగ్యాలకు గురి కావడం జరిగింది ఈరోజు భువనగిరి పురపాలక సంఘం సహకారంతో ప్రజల సంరక్షణ కొరకు మాజీ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందితో వీధి కుక్కలను పట్టించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ పట్టణంలోని వీధి కుక్కలు విపరీతంగా విచ్చలవిడిగా అమాయకులైన విద్యార్థులపై వయోవృద్ధులపై చిన్నారులపై ఎగబడి కరవడంతో ఎంతోమంది గాయాలపాలు గురికావడం జరుగుతుంది మున్సిపల్ కమిషనర్ రామలింగం ఇట్టి సమస్యలపై తెలియజేసిన వెంటనే మున్సిపల్ వారు ప్రత్యేక చొరవతో ఈరోజు మా వార్డులోని విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలను పట్టుకోవడం జరిగింది వీధి కుక్కలను శాశ్వతంగా ప్రజల నివసిస్తున్న ప్రాంతాలలో సంచరించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజల పక్షాన ప్రభుత్వ అధికారులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె నరేందర్ గేద వినయ్ భూషపాక ప్రవీణ్ జంగిటి లక్ష్మయ్య ఉడుత ప్రసాద్ బర్రె ప్రభాకర్ సంపత్ గోపి బాబు నవీన్ రాజు తదితరులు పాల్గొనడం జరిగింది



## ఠాకూర్ బాలాజీ సింగ్ కుటుంబాన్ని పరామర్శించిన

### - తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి సెప్టెంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ లో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్ తండ్రి రతన్ సింగ్ ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లిన కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.ఆయన వెంట కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం,రాచోటి శ్రీశైలం, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మధు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గోపాల్ నాయక్, శ్రీశైలం గౌడ్,జ్యోతయ్య, దారమోని గణేష్, వహీద్ గుమ్మకొండ రాజు,పూరి రమేష్,వట్టేపు కిషోర్, ఖాదర్, సాదిక్,సురేష్ గౌడ్,దేవయ్య,కృష్ణ, హనుమంతు నాయక్,వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా భగవాన్ సత్యసాయి శతవర్ణ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 20.... భగవాన్ శ్రీ సత్యసాయి శతవర్ష జయంతి ఉత్సవాలను తార్నాకలోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో సత్యసాయి తార్నాక సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతిని పురస్కరించుకొని లక్ష రుద్రాక్ష పూజ, ఓంకార సుప్రభాతం, పల్లకి సేవ, అమ్మవారికి కుంకుమార్చన, సహస్ర లింగార్చన సహిత రుద్ర హోమం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తార్నాక సమితి కన్వీనర్ పి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కొత్తవారు స్వామివారి అనుగ్రహ పాత్రులు కావడం కోసం 100 జంటలతో సాయి నామస్మరణ జరిపి వారి కుటుంబ సభ్యులకు స్వామివారి కరుణ కటాక్షాలు ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, బి. అశోక్ కుమార్, తులసీరామ్, అప్పారావు, మర్రి కృష్ణారెడ్డి, చంద్రశేఖరప్ప తదితరులు పాల్గొన్నారు.



## శిల్పారామం లో ప్రారంభమైన బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ శనివారం నుండి నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలను మరియు సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం మరియు ఒడిసి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది . శ్రీమతి సస్మితా మిశ్రా శిష్య బృందం ఒడిసి నృత్య ప్రదర్శనలో శుక్లమ్ బారాదరం, నాగేంద్ర హారయా, శంకరాభరణం పల్లవి, శ్రీ హరి స్తోత్రం, బట్టు, బసంత్ పల్లవి, మాతంగి, మోక్ష మొదలైన అంశాలను దివ్యశ్రీ , ఆర్వీ, ధన్వి, వన్య, అన్విక, శుభశ్రీ, అంకిత, ఐశ్వర్య, ప్రియా, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి తనుశ్రీ బైనిక్ శిష్య బృదం భరతనాట్య ప్రదర్శనలో ఓం హరీం, నటేశ కౌతం, అయిగిరినందిని, ఓం జయంతంగ్ దేవి చాముండే , వినాయక కౌతం, పుష్పాంజలి, భైరవి శతకం, అగ్నికన్య, అంశాలను సానియా, సేజల్, వామిక, ద్యుతి, నవ్య, డివిలీన్, ఓజస్విత, నిరవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## జూబ్లీహిల్స్ లో భారాస విజయం ఖాయం....

### శేరిలింగంపల్లిలో ను ఉప ఎన్నిక తథ్యం

### జూబ్లీహిల్స్ గెలుపుతో శేరిలింగంపల్లిలోనూ గెలుస్తాం

### భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రభాత సూర్య : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ వెల్లడించారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారాస బంపర్ మెజార్టీతో విజయం సాధించబోతున్నట్లుగా ధీమా వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారాస నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రవీందర్ యాదవ్.. కాంగ్రెస్ పార్టీకి హైదరాబాద్ నుంచి ప్రజలు ఓటమి రుచి చూపిస్తారని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. సామాన్యులు కాంగ్రెస్ సర్కార్ లో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ఆ ప్రభావం ఈ ఉప ఎన్నికల్లో కనిపించబోతుందన్నారు. అంతే కాదు కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ చేసిన మార్పు మాయ నుంచి ప్రజలు బయటపడ్డారని స్పష్టం చేశారు. వాస్తవాలను ప్రజలు గమనించారని, మోసాలతో ప్రజలను మభ్యపెట్టలేరని రవీందర్ యాదవ్ తెలిపారు.

### కేసీఆర్, కేటీఆర్ చేసిన అభివృద్ధే మా పార్టీని గెలిపిస్తుంది -రవీందర్ యాదవ్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనంతరం శేరిలింగంపల్లిలోనూ ఉప ఎన్నిక రానున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. జూబ్లీహిల్స్ విజయంతో భారాస శేరిలింగంపల్లిలోనూ అదే ఊపును కొనసాగిస్తుందన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను ప్రజలు తిరస్కరిస్తున్నారని, వారిని చిత్తు చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధం ఉన్నారన్నారు. శేరిలింగంపల్లిలో భారాస చాలా బలంగా ఉందన్నారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మరిచిపోలేదన్నారు. శేరిలింగంపల్లిలో అభివృద్ధికి నాటి భారాస సర్కార్, అప్పటి సీఎం కేసీఆర్ అత్యధిక నిధులను కేటాయించారని గుర్తు చేశారు. కేటీఆర్ అహర్నిషలు కష్టపడి నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని రవీందర్ యాదవ్ కొనియాడారు. రానున్న శేరిలింగంపల్లిలోనూ కేటీఆర్ ఆధ్వర్యంలో గెలవబోతున్నట్లుగా భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.



## జిల్లెల్ల గ్రామ అభివృద్ధే లక్ష్యం: జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు

కల్వకుర్తి సెప్టెంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో మంజూరు అయిన సిసి రోడ్డు పనులకు ప్రత్యేక పూజలు చేసి ఎస్టి ఎస్సి మానిటరింగ్,విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో ఇప్పటికే గ్రామంలో దాదాపు కోటిన్నర పై చిలుకు రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, తిరుపతి గౌడ్,దేవాలయ చైర్మన్ రవి గౌడ్,నాయకులుతాడెం మల్లయ్య, ఎముక మహేష్,పట్టపర్ల పాండు గౌడ్, కుమ్మరి శ్రీరాములు, యార సురేష్, కుమ్మరి సాయి, కొమ్మగోని జంగయ్య, పర్వత్ రెడ్డి, యార పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

### విద్యార్థులతో బతుకమ్మ ఆడిన పాఠశాల ఉపాధ్యాయులు



దేవరకొండ సెప్టెంబర్ 20 వార్త మిర్రర్ :తెలంగాణ పుడమి ఒడిలో పురుడుపోసుకున్న పూలను పూజించే పండగే బతుకమ్మపండగ అని ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ అన్నారు. దేవరకొండ పట్టణంలో శనివారం నాడు ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ పాఠశాలలో బతుకమ్మ వేడుకలను విద్యార్థులు పాఠశాల యజమాన్యం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో భాగంగా విద్యార్థులు తీరక్క పూలతో బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆటపాటలతో పండుగ వాతావరణం లో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈ పండగ ఆడబిడ్డల ఆత్మ గౌరవం, ఆత్మీయ సమ్మేళనానికి ప్రతీక. ప్రకృతితో మమేకమై జరుగుపుకునే బతుకమ్మ పండగను చిన్నా పెద్దా తేడా లేకుండా ఆడుతూ పాడుతూ ఘనంగా జరుపుకుంటారు అని వారు తెలిపారు.తెలంగాణ లోసంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ రాష్ట్రం నిలయమైందన్నారు. రంగురంగుల పూలను దేవతగా కొలిచి పువ్వులనే బతుకమ్మగా పేర్చి గౌరమ్మను పెట్టి మన తెలంగాణలో దేవతగా కొలిచే బతుకమ్మ సంబరాలు నిర్వహించడం మన అదృష్టమని ఆయన అన్నారు. అనంతరం బతుకమ్మలను అత్యంత శోభాయమానంగా అలంకరించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# టాక్సులు కడుతున్నా అభివృద్ధి నోచుకోని 21వ డివిజన్

వార్త మిర్రర్ రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20 :బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు క్రమం తప్పకుండా టాక్సులు కడుతున్నప్పటికీ, గతంలోనే ఆమోదించిన అనేక అభివృద్ధి పనులు ఇంతవరకు ప్రారంభం కావడం లేదు. దీనిపై 21వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు: 03/07/2023 %-% భీష్మ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ (డోమ్ ఆడిటోరియం) %- ?15,00,000/- 12/12/2022 -% భీష్మ నగర్ కాలనీలో చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధి %- ?%8,00,000/-గండారెడ్డి నగర్ కాలనీ %-% ఓపెన్ జిమ్ %- ?15,00,000/- 13/05/2023 -% భీష్మ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ఎలక్ట్రిఫికేషన్ %- ?%10,00,000/- కొన్ని పనులకు ఇప్పటికే టెండర్లు పూర్తయినా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ ఆవేదన:21వ డివిజన్ ప్రజలపై ఎందుకు చిన్న చూపు చూపుతున్నారు? మా ప్రజలు టాక్సులు కట్టడం లేదా? గతంలో ఆమోదం వచ్చిన పనులు ఇప్పటికీ పెండింగ్లో ఉండడం ప్రజలతో జరిగిన పెద్ద అన్యాయం. వెంటనే పనులు ప్రారంభించకపోతే, ప్రజలందరితో కలిసి కార్పొరేషన్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టక తప్పదు" అని మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ స్పష్టం చేశారు.



కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాళ్ళగూడం రామకృష్ణారెడ్డి బీజేవైఎం నాయకులు బంగారు రాహుల్ సతీష్నందా పాల్గొన్నారు

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు...



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : భారత్ మాతాకీ జై సేవ పక్షంలో భాగంగా శనివారం నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన 75 పురస్కరించుకొని మియాపూర్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మరియు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మక్త మహబూబ్ పేట లో గవర్నమెంట్ స్కూల్లో గుండె గణేష్ ఆధ్వర్యంలో స్కూల్లో టాయిలెట్స్ పరిసరాలను శుభ్రపరచడం జరిగింది అదేవిధంగా ఓంకార్ నగర్ పారానంది నాగుల్ ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటడం జరిగింద. ఈ కార్యక్రమంలో సేవాపక్ష కన్వీనర్ పట్టాభిరామ్ కోకన్వీనర్లు డి.చందు ఏ.మన్యం జిల్లా సెక్రెటరీ మాణిక్య రావు జిల్లా ఎస్టీ జనరల్ సెక్రెటరీ విజేందర్ సింగ్ డివిజన్ ఉపాధ్యక్షులు సురేష్ ముదిరాజ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి లు జె శ్రీనివాస్ కే.ప్రసాద్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి మరియు జె.శ్రీధర్ జె.రాము దత్తు యాదవ్ సోను యాదవ్ హరి నరేష్ సీనియర్ నాయకులు ప్రభాకర్ ఓంకార్ నగర్ బస్తీవాసులు మొదలైన వారు పాల్గొన్నారు.



## ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 20 : తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతికకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ ముందస్తుగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. రాయికల్ మండల కేంద్రం తో పాటు కిష్టంపేట, అల్లీపూర్, ఆలూరు, ఇటిక్యాల ల లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థి విద్యార్థులు శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కిష్టంపేటలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు శనివారం రోజున వైభవంగ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల ఆట స్థలంలో బతుకమ్మ వృత్తాకారంలో బతుకమ్మ ఆటను ఆడిన అట చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జూపెల్లి తిరుమలరావు మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ రాష్ట్రం నిలయమైందన్నారు. రంగురంగుల పూలను దేవతగా కొలిచి పువ్వులనే బతుకమ్మగా పేర్చి గౌరమ్మను పెట్టి మన తెలంగాణలో దేవతగా కొలిచే బతుకమ్మ సంబరాలు నిర్వహించడం మన అదృష్టమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో రాజమణి, శేఖర్,నరేష్ ల,సోపియా, సుధపాల్గొన్నారు.

## పంట నష్టం జరిగిన రైతుల పొలాలను సందర్శించిన.. వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 20 : చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం, మల్కాపురం గ్రామంలో అధిక వర్షాల కారణంగా వాగుల కట్ట తెగి పంట నష్టం సంభవించడం జరిగింది. పంట నష్టం జరిగిన రైతుల పొలాలను మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు ఏఈవోలు, రైతులు సందర్శించి ప్రాథమికంగా 63 ఎకరాల వరి చేను,చిన్న కొండూరు గ్రామంలో ఐదెకరాల పత్తి చేను నష్టం జరిగిందని అన్నారు.ఈ రిపోర్ట్ తయారుచేసి పై అధికారులకు అంద జేయడం జరిగింది.రైతు వారీగా జాబితా తయారు చేసి ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుంది అని తెలిపారు.



## ప్రగతి హై స్కూల్లో ముందస్తు మహా బతుకమ్మ సంబరాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 20 : జగిత్యాల జిల్లా రాయికల్ లోని ప్రగతి హై స్కూల్ ప్రాంగణం బతుకమ్మ పండుగ శోభతో అలరారింది. విద్యార్థినులు సంప్రదాయ వేషధారణలో, తలపై బతుకమ్మలతో పాల్గొని వేడుకలను వైభవంగా జరిపారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, రామలీలలోని రావణాసురుడు, మహాకాళి రూపాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ ౦ "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రతిబింబం. పిల్లలకు సంప్రదాయ విలువలు, ఆచారాలను పరిచయం చేయడం మా పాఠశాల ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థులు చిన్న వయస్సులోనే తమ సంస్కృతి, సంప్రదాయాలపై గౌరవభావం పెంపొందించుకోవాలి" అని తెలిపారు. విద్యార్థులు పాటలు, నృత్యాలతో వేడుకలను మరింత అందంగా తీర్చిదిద్దగా, "ప్రగతిలో ముందస్తు మహా బతుకమ్మ సంబరాలు" అన్న నినాదంతో పాఠశాల ప్రాంగణం పూలదండెలు, రంగోలిలతో ముస్తాబై ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించింది. అనంతరం కొమురవెల్లి చిరంజీవి మాస్టర్ ఆధ్వర్యంలో దాండియా నృత్యాలతో ఆహ్లాదకర వాతావరణన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, మహిళా పోషకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

### గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 20 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల లో ముందస్తు బతుకమ్మ పండుగను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నుండి దసరా సెలవులు కావడంతో ముందస్తు గా బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ మాట్లాడుతూ తెలంగాణ సాధనలో బతుకమ్మ పాటలు విశేషమై పాత్ర పోషించాయని అన్నారు. భారతీయ సంస్కృతి లో తెలంగాణ లో మహిళలకు విశిష్ఠమైన స్థానం వున్నదని, బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నామని అన్నారు. బతుకమ్మ ను సాక్షాత్తు ఆదిశక్తి గౌరీ మాతగా భావించి పూజిస్తామని, ఈ పండుగలో శక్తి ఆరాధన, ఆధ్యాత్మికత దాగివుందని అన్నారు. ఆధ్యాత్మికతతో మనిషి మానసిక ప్రశాంతత లభిస్తుందని, సాత్వికులుగా, ఉత్తములుగా తయారవ్వడానికి దోహదపడుతుంది అన్నారు. పిల్లలు పూలతో అలంకరించిని బతుకమ్మ ఆటపాటలతో నృత్యం తో పూజించి నిమజ్జనం చేస్తారు. ప్రధానోపాధ్యాయులు పిల్లలకు మిఠాయి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం, ఎద్దండి రమేష్ రెడ్డి, హన్మంతరావు, జియావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

- బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక...
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి
- త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు
- త్రినిటీ ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల








వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 20 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 24 అడుగుల బతుకమ్మను శనివారం రోజున గాంధీ పార్క్ఆవరణలో విద్యార్థులు ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పూల బతుకమ్మలను తయారు చేసి నృత్యాలు చేస్తూ, పాటలు పాడుతూ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో ఆనందంగా ఆహ్లాదంగా బతుకమ్మ పాటలకు అనుగుణంగా కోలాటం ఆడడం జరిగింది.తనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మి మాట్లాడుతూబతుకమ్మ పండుగ తెలంగాణ పండుగలలో చాలా ప్రత్యేకమైన పండుగ.దేశ విదేశాల్లో తెలంగాణ వారు బతుకమ్మ పండుగను సాంప్రదాయపద్ధంగా నిర్వహిస్తారు.ఈ కాలంలో పూచే ప్రకృతి సిద్ధమైన పూలతో చేసి పసుపుతో గౌరమ్మ చేసి ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలెట్టి తొమ్మిది రోజుల్లో సద్దుల బతుకమ్మ వరకు ఊరూరూ వాడవాడల చిన్న, పెద్దలు కలిసి బతుకమ్మ వేడుకలను చాలా ఘనంగా జరుపుకుంటారు.ఉగ్రరూపమైన సూర్యుని చూపెడుతూబాలబాలికలు బతుకమ్మ చుట్టూ ఆడుతూ ఉంటే సూర్యుడు వెలవెల పోయాడు అని అన్నారు. 3000 మంది త్రినిటీ బాలబాలికలతో ఈ కార్యక్రమాన్ని పంచుకోవడం ఎన్నటికీ మరువలేని మంచి అనుభూతిని కలిగించిందని అన్నారు. భారీ బతుకమ్మను ఏర్పాటు చేసి నన్ను ఆహ్వానించిన త్రినిటీ విద్యాసంస్థలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు, మాజీ కౌన్సిలర్లు కాసర్ల మంజుల, కామిశెట్టి శైలజ,బోడిగే అరుణ,వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, ఊదరి నరసింహ,మొగుదాల రమేష్ గౌడ్,మండల గాంధీ గ్లోబల్ సభ్యులు వెన్ రెడ్డిసంధ్య,త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కే వి బి కృష్ణారావు,విద్యాసంస్థల డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జని మంజుల,విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# జ్వరం వచ్చినప్పుడు తాగుతున్నారా..? తప్పక ఈ విషయాలు తెలుసుకోండి

%ూ=ూ% అనేది ఔషధం కాదు.. కానీ శరీరానికి నీరు, లవణాలను తిరిగి అందించే బెస్ట్ సొల్యూషన్. తేలికపాటి సందర్భాల్లో ఇది సరిపోతుంది, కానీ సమస్య తీవ్రమైతే, మందులు అవసరం అవుతాయి. %ూ=ూ% తీసుకోవడం మంచిదా..? కాదా..? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.. జ్వరం వచ్చినప్పుడు చాలా మంది %ూ=ూ% తాగుతారు. దీనివల్ల శరీరం త్వరగా హైడ్రేట్ అవుతుంది. శరీరం కోల్పోయిన నీరు, లవణాలను తిరిగి పొందడానికి సాధారణంగా ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ తీసుకుంటారు. అయితే మాత్రమే సరిపోతుందా..? దీనితో పాటు మందులు తీసుకోవాలా..? అనే సందేహాలు చాలామందిలో ఉంటాయి. ఈ విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం..వాంతులు లేదా విరేచనాలు ఎక్కువగా అయినప్పుడు శరీరం నుంచి కేవలం నీరే కాదు, ముఖ్యమైన లవణాలు, ఖనిజాలు కూడా కోల్పోతాయి. దీనివల్ల బలహీనత, తలతిరగడం వంటి సమస్యలు వస్తాయి. %ూ=ూ% ద్రావణంలో ఉప్పు, చక్కెర, ఎలక్ట్రోలైట్లు సరైన మోతాదులో ఉంటాయి. ఇది శరీరానికి తక్షణ శక్తినిచ్చి, డీహైడ్రేషన్ కాకుండా కాపాడుతుంది. తో పాటు మందులు తీసుకోవాలా?సాధారణ పరిస్థితుల్లో: తేలికపాటి వాంతులు లేదా విరేచనాలు అయినప్పుడు కేవలం %ూ=ూ% మాత్రమే సరిపోతుంది. చాలామందికి మందులు లేకుండానే నయమవుతుంది.తీవ్రమైన పరిస్థితుల్లో: విరేచనాలు ఆగకుండా కొనసాగినా, కడుపు నొప్పి వచ్చినా, లేదా రక్తంతో కూడిన విరేచనాలు అయినా %ూ=ూ% మాత్రమే సరిపోదు. ఇలాంటి సందర్భాలలో వెంటనే వైద్యుడిని సంప్రదించి, వారు సూచించిన మందులు తీసుకోవాలి.వైద్యులు సాధారణంగా %ూ=ూ% తో పాటు కొన్ని రకాల మందులను సూచిస్తారు.యాంటీబయాటిక్స్: బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వల్ల విరేచనాలు అయినప్పుడు మాత్రమే డాక్టర్లు వీటిని సూచిస్తారు.ప్రోబయోటిక్స్: పేగుల్లో మంచి బ్యాక్టీరియాను పెంచి, పేగులను బలోపేతం చేయడానికి ఈ మందులు సహాయపడతాయి. వైద్యులు తరచుగా వీటిని %ూ=ూ% తో పాటు సిఫార్సు చేస్తారు.వాంతులు లేదా జ్వరం కోసం మందులు కూడా వైద్యుని సలహా మేరకు మాత్రమే తీసుకోవాలి. ప్యాకెట్‌పై ఉన్న సూచనలను ఖచ్చితంగా పాటించండి.ద్రావణం తయారు చేసే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోండి. ద్రావణాన్ని సిప్ సిప్‌గా, నెమ్మదిగా తాగాలి.ద్రావణంలో




అదనంగా చక్కెర లేదా ఉప్పు కలపకూడదు.ఎల్లప్పుడూ చల్లార్చిన మరిగించిన నీటితో మాత్రమే కలపండి.రసాలు, కూల్ డ్రింక్స్ వంటి వాటిని %ూ=ూ% తో కలపకూడదు.తయారు చేసిన ద్రావణాన్ని 24 గంటలకు మించి నిల్వ ఉంచకూడదు. శరీరం డీహైడ్రేషన్ అయి నప్పుడు చాలా సురక్షితమైన, ప్రభావవంతమైన పరిష్కారం. అయితే తీవ్రమైన సమస్యలు ఉంటే మాత్రం వెంటనే వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోవడం ఉత్తమం.

# సిగరేట్ మానేస్తే డయాబెటిస్ వ్యాధి నయమవుతుందా? డాక్టర్లు ఏం చెబుతున్నారంటే..

డయాబెటిస్ ఉన్నవారిలో క్లోమం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. అలాగే, శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేకపోతుంది. కాలక్రమేణా రక్తంలో అధిక చక్కెర పెరిగి శరీర అవయవాలను దెబ్బతీస్తుంది. గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం, అంధత్వం వంటి సమస్యలు తీవ్రమై ప్రాణాంతకం అవుతాయి..డయాబెటిస్ అనేది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య. ఇది శరీరం గ్లూకోజ్‌ను జీవక్రియ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ఈ వ్యాధి ఉన్నవారిలో క్లోమం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. అలాగే, శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించు కోలేకపోతుంది. కాలక్రమేణా రక్తంలో అధిక చక్కెర పెరిగి శరీర అవయవాలను దెబ్బతీస్తుంది. గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం, అంధత్వం వంటి సమస్యలు తీవ్రమై ప్రాణాంతకం అవుతాయి. ఇందులో టైప్ 2 డయాబెటిస్ అత్యంత సాధారణ రకం. ఇది ప్రపంచవ్యాప్తంగా 95% కంటే ఎక్కువ కేసులకు కారణమవుతుంది. ఇక టైప్ 1 డయాబెటిస్ వంశపారంపర్యంగా వస్తుంది. అయితే టైప్ 2 డయాబెటిస్ జీవనశైలి ద్వారా ఎక్కువగా ప్రభావితమవుతుంది.ఆసియన్ హాస్పిటల్‌లోని సీనియర్ వైద్యుడు డాక్టర్ సందీప్ ఖర్బ్ దీని గురించి మాట్లాడుతూ.. ధూమపానం వల్ల డయాబెటిస్ ప్రమాదం ఎలా పెరుగుతుందో వివరించారు. ధూమపానం చేయని వారి కంటే ధూమపానం చేసేవారికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం 30 నుంచి 40 శాతం ఎక్కువని ఆయన అన్నారు. సిగరెట్ రసాయనాలు కణాలను దెబ్బతీస్తాయని, వాపుకు కారణమవుతాయని, రక్తంలో చక్కెరను నియంత్రించే శరీర సామర్థ్యాన్ని తగ్గిస్తాయని ఆయన వివరించారు. ధూమపానం మధుమేహ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది. మధుమేహం ఉన్నవారు ధూమపానం చేస్తే.. వారికి గుండె సమస్యలు, అధిక రక్తపోటు, మూత్రపిండాలు దెబ్బతినడం, అంధత్వం, రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వల్ల అవయవాలు విచ్ఛేదనం అయ్యే అవకాశం ఉందని డాక్టర్ ఖార్బ్ హెచ్చరిస్తున్నారు.ధూమపానం మానేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..రక్తంలో చక్కెర నియంత్రణమెరుగైన ఇన్సులిన్ సెన్సిటివిటీశస్త్రచికిత్స నుంచి వేగంగా కోలుకోవడంగుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం ప్రమాదం తగ్గుదల ధూమపానం మానేసిన 8 వారాలలోనే ఇన్సులిన్ మరింత సమర్థవంతంగా పనిచేయడం ప్రారంభిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుందని పరిశోధనలో తేలింది. ధూమపానం మానేయడం వల్ల మధుమేహం నయం కాకపోయినా, శరీరాన్ని వ్యాధి నుంచి దూరంగా ఉంచడంలో, సంబంధిత ప్రాణాంతక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది.సిగరెట్ మానేస్తే డయాబెటిస్ వ్యాధి నయమవుతుందా? డాక్టర్లు ఏం చెబుతున్నారంటే..డయాబెటిస్ అనేది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్య. ఇది శరీరం గ్లూకోజ్‌ను జీవక్రియ చేసే సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. ఈ వ్యాధి ఉన్నవారిలో క్లోమం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. అలాగే, శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేకపోతుంది. కాలక్రమేణా రక్తంలో అధిక చక్కెర పెరిగి శరీర అవయవాలను దెబ్బతీస్తుంది. గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం, అంధత్వం వంటి సమస్యలు తీవ్రమై ప్రాణాంతకం అవుతాయి. ఇందులో టైప్ 2 డయాబెటిస్ అత్యంత సాధారణ రకం. ఇది ప్రపంచవ్యాప్తంగా 95% కంటే ఎక్కువ కేసులకు



కారణమవుతుంది. ఇక టైప్ 1 డయాబెటిస్ వంశపారంపర్యంగా వస్తుంది. అయితే టైప్ 2 డయాబెటిస్ జీవనశైలి ద్వారా ఎక్కువగా ప్రభావితమవుతుంది.ఆసియన్ హాస్పిటల్‌లోని సీనియర్ వైద్యుడు డాక్టర్ సందీప్ ఖర్బ్ దీని గురించి మాట్లాడుతూ.. ధూమపానం వల్ల డయాబెటిస్ ప్రమాదం ఎలా పెరుగుతుందో వివరించారు. ధూమపానం చేయని వారి కంటే ధూమపానం చేసేవారికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం 30 నుంచి 40 శాతం ఎక్కువని ఆయన అన్నారు. సిగరెట్ రసాయనాలు కణాలను దెబ్బతీస్తాయని, వాపుకు కారణమవుతాయని, రక్తంలో చక్కెరను నియంత్రించే శరీర సామర్థ్యాన్ని తగ్గిస్తాయని ఆయన వివరించారు. ధూమపానం మధుమేహ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది. మధుమేహం ఉన్నవారు ధూమపానం చేస్తే.. వారికి గుండె సమస్యలు, అధిక రక్తపోటు, మూత్రపిండాలు దెబ్బతినడం, అంధత్వం, రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వల్ల అవయవాలు విచ్ఛేదనం అయ్యే అవకాశం ఉందని డాక్టర్ ఖార్బ్ హెచ్చరిస్తున్నారు. ధూమపానం మానేసిన 8 వారాలలోనే ఇన్సులిన్ మరింత సమర్థవంతంగా పనిచేయడం ప్రారంభిస్తుంది.

# అరటి లేదా ఆపిల్.. బరువు తగ్గేందుకు ఏ పండు మంచిది!

ఈ మధ్య చాలా మంది బరువు తగ్గాలని, స్లిమ్‌గా కనిపించాలని అనుకుంటున్నారు. ఇందుకోసం జిమ్ వెళ్లి వర్కౌట్స్ చేయడం, డైట్స్ ఫాలో అవడం చేస్తుంటారు. ఈ క్రమంలో బరువు తగ్గేందుకు కొన్ని రకాల పండ్లను కూడా ఎంపిక చేసుకుంటారు. వాటిలో అరటి, ఆపిల్ పండ్లు కూడా ఉన్నాయి. ఈ రెండిటింలో బరువు తగ్గేందుకు ఏది ప్రయోజనకరంగా ఉంటుందో ఇక్కడ తెలుసుకుందాం.బరువు తగ్గాలనుకునే వారు తినే పండ్లలో అరటి, ఆపిల్ అనేవి అగ్రస్థానంలో ఉంటాయి. వేయిట్ లాస్ అవ్వాలనుకున్న చాలా మంది వ్యాయామం తర్వాత లేదా ముందు ఈ పండ్లను తీసుకుంటారు. కానీ బరువు తగ్గడానికి ఏది బాగా సరిపోతుంది? ఫైబర్, యాంటీఆక్సిడెంట్ల నుండి కేలరీలు, చక్కెర వరకు, వాటిలోని పోషకాలను పోల్చి చూశాం. దీన్ని బట్టి మీరు బరువు తగ్గడానికి ఏ పండు ఉత్తమమైనది అనేది పరిశీలిద్దాం.అరటిపండ్ల ఆరోగ్య ప్రయోజనాలుఅధిక పోటాషియం:






## సాయి జీనియస్ హై స్కూల్ లో ఎల్లో డే మరియు ముందస్తు బతుకమ్మ సంబరాలు.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, సెప్టెంబర్ 20

కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో ఎల్లో డే ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు మరియు ఉపాధ్యాయులు అందరూ ఎల్లో కలర్ డ్రెస్ ధరించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి చౌకీ రమేష్ గారు మాట్లాడుతూ పసుపు రంగు జీవనంలో సంతోషం, సానుకూల దృక్పథాన్ని కలిగిస్తుందని, విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి దోహదం చేస్తుందని, ఎల్లో రంగులో ఉండే పండ్లు, అరటి పప్పాయ మామిడి మోసంబి జామ మొక్కజొన్న లో లభించే విటమిన్ ఏ బి మరియు సి గురించి విద్యార్థులకు తెలియజేశారు కావున ప్రతి దినము ఏదైనా ఒక పండును తింటే ఆరోగ్యంగా ఉండగలమని పిల్లలకు తెలియజేశారు అంతేకాకుండా పసుపు రంగులో ఉండే పసుపును శుభకార్యముల ఉపయోగిస్తారని, మన పూర్వీకులు ఎవరైనా గాయం పడ్డప్పుడు పసుపును పెట్టి కట్టు కట్టే వారని పసుపు ఆంటీబటిక్ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ముందస్తు బతుకుతున్న వేడుకలు కూడా ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం లో కాంగ్రెస్ విఫలం: కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

వార్త మిర్రర్, మౌలాలి: కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలం అయ్యిందని వినాయక నగర్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి తెలిపారు.ఎమ్ ఆర్ పి ఎస్,విహెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కి సంఘాల నాయకులు పెన్షన్ దారులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీహెచ్ పి ఎస్ ఎంఆర్పిఎస్ నాయకులు కార్పొరేటర్ తో గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ప్రకారం పెన్షన్ దారులకు పెన్షన్ను అందించడం లేదని ఈ విషయంపై బిజెపి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలని అలాగే జిహెచ్ఎంసి కౌన్సిల్లో మాట్లాడని విజ్ఞప్తి చేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు ప్రభుత్వ విధానాన్ని వికలాంగులను మోసం చేస్తున్న అంశాన్ని తగు సందర్భాలలో మాట్లాడతానని హామీ ఇచ్చారు.కొత్త పెన్షన్ల మంజూరు చేయడంతో పాటు పాత వారికి పెన్షన్ను పెంచి అందించాలని మా డివిజన్లో కూడా చాలామంది పెన్షన్దారులు మా దృష్టికి తీసుకు వస్తున్నారని వాళ్ళ ఇబ్బందులను కూడా మేము గుర్తు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,జాతీయ నాయకులు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్, ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, విహెచ్పిఎస్ నాయకులు కే బి జె హరి, పి రాములు, సోను, నరసింహ,రాములు యాదవ్, రమాదేవి,జ్యోతి కీర్తి,ఎన్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.



## రాసాల జయంత్ సాగర్ పంచదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, యాదాద్రి భగీరథ ఆత్మగౌరవ భవన్ ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ సాగర్ – కుమారుడు రాసాల జయంత్ సాగర్ పంచదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతికి ఎదిగిన కుమారుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు, కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని వారిని ఓదార్చారు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, జక్కల యాదయ్య, బిజెపి నాయకులు రసాల యాదయ్య, గౌల్లూరు యాదయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, బొడ్డుపల్లి లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ టీచర్ గూడూరీ అంజిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గూడూరి అంజిరెడ్డి (రిటైర్డ్ టీచర్) సతీమణి విజయమ్మ ఇటీవల మరణించగా.నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరికొద్దిరోజుల క్రితం విజయమ్మగారి ఆరోగ్యం బాలేదన్న విషయాన్ని తెలుసుకొనిపరామర్శించేందుకు వచ్చిన సందర్భంలో ఎంతో ఆప్యాయతతో చర్చించిన అన్ని విషయాలను, జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత గూడూరి ఇంద్రసేనారెడ్డి, బీజేవైఎం నేత, సామాజికవేత్త గూడూరి మంజునాథ్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్, కొండ గిరి గౌడ్, రాచకొండ రవీంద్ర చారి, ఢిల్లీ వెంకట్, వెంకం భాయ్ తండా మాజీ సర్పంచ్ పాండు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.